**BLUE PRINT & SAMPLE QUESTION PAPER - TELUGU TELANGANA (089)**
**CLASS - X FOR THE ACADEMIC YEAR 2021 -22**

# TERM – I BLUE PRINT

**MAX MARKS - 40** **TIME: 90 Min.**

**1.అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**2.ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**3. మొత్తం 50 ప్రశ్నలు – 40 ప్రశ్నలు రాయాలి**

| వ.సంఖ్య | బోధనాంశములు/ పాఠ్యాంశములు | బహుళైచ్ఛిక ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు |
|---|---|---|---|---|
| 1 | అపరిచిత గద్యాంశము | రెండింటి లో ఒకటి రాయాలి (10) 5X1=5 | 1 | 5మా |
| 2. | పరిచిత గద్యాంశము (ఇవ్వబడిన సిలబస్ లోని గద్య పాఠముల నుండి) | 5 | 1 | 5మా |
| 3. | పరిచిత పద్యాంశము (ఇవ్వబడిన సిలబస్ లోని పద్య పాఠముల నుండి) | రెండింటి లో ఒకటి రాయాలి (10) 5X1=5 | 1 | 5మా |
| 4. | సాహిత్య విభాగము (ఇవ్వబడిన సిలబస్ లోని సెక్షన్ D గద్య, పద్య పాఠములు, ఉపవాచకముల నుండి) | 14 | 1 | 14మా |
| 5. | వ్యాకరణం | సంధులు -3<br>అలంకారాలు - 3<br>పర్యాయ పదాలు-2<br>జాతీయాలు-1<br>సామెతలు-1<br>పాఠ్యాంశ ప్రక్రియలు-1 | 1 | 11మా |
| | | మొత్తం 50 | 1 | మార్కులు 40 |

# TEXT BOOK: SINGIDI – 2

**SAMPLE QUESTION PAPER - TERM – I**

**TELUGU TELANGANA (089)**

**CLASS - X - 2021 -22**

**MAX MARKS - 40** **TIME: 90 Min.**

**1.ఈ ప్రశ్న పత్రము 3 (మూడు) విభాగాలుగా విభజించబడింది.**

**2.అన్ని విభాగములు తప్పనిసరిగా రాయాలి. ఐచ్ఛికము నందు నచ్చిన ప్రశ్నను ఎంపిక చేసుకోవచ్చు.**

**3.అన్ని ప్రశ్నలు బహుళైచ్ఛిక (MCQ) ప్రశ్నలు.**

**4.ప్రతి ప్రశ్నకు ఒక (1) మార్కు కేటాయించబడినది.**

**5.మొత్తం 50 ప్రశ్నలు ఇవ్వబడ్డాయి. 40 ప్రశ్నలు రాయాలి. మొత్తం 40 మార్కులు.**

## విభాగము – ఎ

**ఈ విభాగములో ఇవ్వబడిన రెండు గద్యాంశములలోనుండి ఒక దానిని స్వీకరించి జవాబులు రాయాలి.**

(i) ఈ క్రింది గద్యాంశమును చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు ఇవ్వబడిన జవాబులలో సరియైన జవాబును గుర్తించి రాయండి.

సిరులు పండే నేలలకు సాగునీటిని అందిస్తున్న భారతీయ నదులు ఇప్పుడుతీవ్రమైన ముప్పును ఎదుర్కుంటున్నాయి. నానాటికీ క్షీణించి పోతున్నాయి. జనాభా నానాటికీ ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోవటం, అభివృద్ధి పేరిట సాగుతున్న విధ్వంసం జీవనదులు కుంచించిపోవటానికి కారణమైతే, యథేచ్ఛగా సాగుతున్న అడవుల నరికివేత మరొక ప్రధాన కారణం. రాబోయే పదిహేనేళ్ళలో మనిషి మనుగడకు అవసరమైన నీటిలో కేవలం 50 శాతం మాత్రమే లభ్యమవుతుందని కొన్ని నివేదికలు చెప్తున్నాయి. రాబోయే 20 సంవత్సరాలలో అన్ని జీవనదులు కేవలం వర్షాకాలంలో మాత్రమే ప్రవహిస్తాయని అంచనా. దేశంలోని 25 శాతం భూభాగం ఎడారిగా మారిపోతుందని అంచనా. మరి ఈ నదుల సంరక్షణ ఎలా ?

నిపుణుల సలహా మేరకు ఉత్తర భారత దేశంలోని బ్రహ్మపుత్ర, గంగవంటి జీవ నదుల నీటిని దక్షిణ భారతానికి మళ్ళించటం ద్వారా ఉత్తరాదికి వరదల బెడదలను నివారించవచ్చు. నీటి సమస్యలను తీర్చవచ్చు. నదికి రెండు వైపులా కిలో మీటర్ పొడవునా వృక్ష సంపదను పెంపొందించాలి. నదులు కలుషితం కాకుండా, పారిశ్రామిక వ్యర్థాలు నదులలోకి వెళ్ళకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికి కలుషితమైన నీటిని ప్రక్షాళన చేయాలి. జాతికి బహుళ ప్రయోజనాలు అందజేయగల నదుల అనుసంధానమే పరిష్కార మార్గం.

ప్రశ్నలు

1. రాబోయే 20 యేళ్ళలో జీవనదులు ఏ కాలంలో ప్రవహిస్తాయని అంచనా వేస్తున్నారు?

    అ) ఎండాకాలం ఆ) వానాకాలం ఇ) చలికాలం ఈ) అన్ని కాలాలలో

2. దేశంలో ఎంత భూభాగం ఎడారిగా మారిపోతుంది ?

    అ) 15 శాతం ఆ)20 శాతం ఇ) 50శాతం ఈ)25శాతం

3. నదులు ఎండిపోకుండా ఉండాలంటే వృక్ష సంపదను ఎక్కడ పెంచాలి ?

    అ) నదికి రెండు వైపులా ఆ) నగరాల మధ్యలో ఇ) సముద్రతీరంలో ఈ)కొండల పైన

4. నీటి అవసరాలు తీర్చటానికి పరిష్కార మార్గం ?

    అ) సముద్ర నీటిని వాడటం ఆ) చెరువుల అనుసంధానం

    ఇ) నదుల అనుసంధానం ఈ)నదులను సముద్రాలలోకి వదలటం

5. ఉత్తరాది నదులకు వరదల బెడదను ఎట్లా నివారించ వచ్చు?

    అ) జీవనదుల నీటిని దక్షిణ భారతానికి మళ్ళించటం ద్వారా

    ఆ) దక్షిణ భారత నదులను ఉత్తరాదికి మళ్ళించటం ద్వారా

    ఇ) కలుషితమైన నీటిని ప్రక్షాళన చేయటం ద్వారా

    ఈ) వ్యర్థ జలాలను నదులలో కలపటం ద్వారా

(ii) ఈ క్రింది గద్యాంశమును చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు ఇవ్వబడిన జవాబులలో సరియైన జవాబును గుర్తించి రాయండి.

ఆధునిక సాహిత్య ధోరణుల్లో చైతన్య స్రవంతి కి విశిష్ట స్థానం ఉంది. ఈ చైతన్య స్రవంతి అనే రచనా శిల్పాన్ని పెంచి పోషించినవాడు జేమ్స్ జాయిస్. చైతన్య స్రవంతి ని గురించి ప్రముఖ రచయిత నవీన్ ఆధునిక సాహిత్యంలో విభిన్న ధోరణులు అనే పుస్తకంలో ఒక వ్యాసం రాశారు. ఈ వ్యాసంలో నవీన్ పాత్రల అంతరంగ ప్రపంచాన్ని సాహిత్య వస్తువుగా స్వీకరించవచ్చని, ఈ ప్రపంచాన్ని కేంద్రంగా చేసుకొని పాత్రల్ని సృష్టించవచ్చని తెలిపారు. చైతన్య స్రవంతి అనే ధోరణికి సిగ్మండ్ ఫ్రాయిడ్ విశ్లేషణా సిద్ధాంతం మూలమని కొందరి అభిప్రాయం. ప్రతి మానవుడిలో సుప్త చేతన అనే బలమైన మానసిక కేంద్రం ఉంటుంది. దాని స్వరూప స్వభావాలు మామూలుగా తెలీవు. నిద్రపోతున్నప్పుడు కన్న కలల్ని విశ్లేషించటం ద్వారా ఈ సుప్త చేతనను తెలుసుకోవచ్చు. కానీ ఈ తరహా రచనలను అర్థం చేసుకోవటానికి పాఠకులు కష్టపడవలసి వస్తుంది. చైతన్య స్రవంతి అనే మాటను మొదటగా శ్రీరంగం శ్రీనివాసరావు గారు ఉపయోగించినట్లు తెలుస్తుంది. చైతన్య స్రవంతి ధోరణిలో రచనలు చేసినవారిలో శ్రీ శ్రీ కోనేటిరావు కథ, రాచకొండ విశ్వనాథ శాస్త్రి గారి అల్పజీవి, నవీన్ అంపశయ్య మొదలైనవాటిని ప్రముఖంగా చెప్పుకోవచ్చు.

6. రాచకొండ విశ్వనాథ శాస్త్రిగారు రాసిన రచన ఏది ?

అ) కోనేటిరావు ఆ ) అల్పజీవి ఇ ) అంపశయ్య ఈ ) స్రవంతి

7. ఆధునిక సాహిత్య ధోరణుల్లో దేనికి విశిష్ట స్థానం ఉంది ?

అ) కథ ఆ) కథానిక ఇ) చైతన్య స్రవంతి ఈ ) కవిత

8. విశ్లేషణా సిద్ధాంతాన్ని రూపొందించినది ఎవరు?

అ) జేమ్స్ జాయిస్ ఆ) సిగ్మండ్ ఫ్రాయిడ్ ఇ) నవీన్ ఈ) చైతన్య

9. నిద్ర పోతున్నప్పుడు కన్న కలల్ని దేని ద్వారా విశ్లేషించవచ్చు?

అ) అసుప్త చేతన ఆ) సుప్త చేతన ఇ) మానసిక కేంద్రం ఈ) సాహిత్యం

10. నవీన్ తన వ్యాసంలో పాత్రలను సృష్టించటంలో దేనిని కేంద్రంగా తీసుకోవచ్చని తెలిపారు?

అ) సమాజాన్ని ఆ) ప్రపంచాన్ని ఇ) గ్రామీయులను ఈ) నగరవాసులను

## విభాగము – బి

ఈ క్రింది సూత్రమును చదివి, దిగువ నిచ్చిన వ్యాకరణ కార్యాలను సాధించండి.

సూత్రము: ***కర్మధారయమునందు తత్సమ పదములకు ఆలుతో సంధి జరిగినప్పుడు, అకారమునకు ఉ కారము, రుగాగమును వస్తాయి.***

11. పై సూత్రము ఏ సంధికి చెందినది?

అ) ఆమ్రేడిత సంధి ఆ) త్రిక సంధి

ఇ) గసడదవాదేశ సంధి ఈ) రుగాగమ సంధి

12. ఆగమము అంటే ఏమిటి?

అ) మిత్రుని వలె వచ్చి చేరేది ఆ) శత్రువు వలె వచ్చి చేరేది

ఇ) శత్రువు వలె రానిది ఈ) శత్రుమిత్రుల వలె వచ్చి చేరే

13. ***ఈ కార్యము కర్తృవాచకము వర్ణమునకు జరుగదు.***

ఈ సూత్రము ఏ సంధికి చెందినది?

అ) పడ్వాది సంధి ఆ) ద్విరుక్తటకార సంధి

ఇ) గసడదవాదేశ ఈ) పుంప్వాదేశ సంధి

14. యాది పదానికి సమానమైన అర్థాన్నిచ్చే పదాలు...........

అ) గుర్తు, సంజ్ఞ ఆ) గుట్టు, మట్టు ఇ) జ్ఞాపకం, స్మృతి ఈ) గతం, స్వగతం

15. మరణం ఎవరికైనా తప్పదు. కాని చావును కోరి, ఎవరూ మృత్యువును ఆహ్వానించరు.

ఈ వాక్యంలో పర్యాయపదాలు గుర్తంచండి.

అ) మరణం, చావు, మృత్యువు ఆ) జీవం, బ్రతుకు, ప్రాణం

ఇ) కరువు, బరువు, మరణం ఈ) పైవేవీ కాదు

16. "రాజు తాడి చెట్టు లాగ పెరిగిపోయాడు" - ఈ వాక్యంలో గల అలంకారం ఏది?

అ) అర్థాంతరన్యాసాలంకారం ఆ) ఉపమాలంకారం

ఇ) క్రమాలంకారం ఈ) అతిశయోక్త్యలంకారం

17. ఉపమానము అంటే ఏమిటి?

అ) ప్రసిద్ధ వస్తువు ఆ) ప్రస్తుత వస్తువు

ఇ) మూడవ వస్తువు ఈ) ఇవేవీ కాదు

18. అర్థాంతర న్యాస అలంకారానికి లక్షణం

అ) ఉపమానమును ఉపమేయంగా ఊహించడం

ఆ) సామాన్యమును విశేషంతో సమర్థించడం

ఇ) విశేషంతో సామాన్యమును సమర్థించడం

ఈ) ఆ మరియు ఇ

19. ఈ క్రింది జాతీయమునకు అర్థములు గుర్తించండి

పీడ వదలడం

అ) నశించడం ఆ) అంతమవడం

ఇ) మరణించడం ఈ) అ,ఆలు సరియైనవి

20. ఈ క్రింది వాక్యానికి సరైన సామెతను గుర్తించండి.

చెరువుల పడ్డోన్ని తీసి బావిలేసినట్లు.

ఆ) కష్టాలపైనా కష్టాలు రావడం ఆ) సుఖాల పైన సుఖాలు రావడం

ఇ) ఒక కష్టం తరువాత సుఖం రావడం ఈ) ఒక సుఖం తరువాత కష్టం రావడం

21. ఈ క్రింది పాఠ్యాంశమునకు సరైన ప్రక్రియను గుర్తించండి.

నగర గీతం---

అ) వచన కవిత ఆ) పురాణ కవిత

ఇ) భాషా వ్యాసం ఈ) చారిత్రక వ్యాసం

## విభాగము – సి

ఈ క్రింది పరిచిత గద్యాంశమును చదివి, అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం ఎంచుకుని రాయండి.

కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారు సంస్కృతాంధ్ర భాషల్లో, కావ్య వ్యాకరణ శాస్త్రాల్లో ఉద్దండ పండితులు. సంస్కృతంలో బిల్హణ మహాకవి రాసిన విక్రమాంకదేవ చరిత్ర మనే ప్రౌఢ కావ్యాన్ని తెలుగులో ఇంకా ప్రౌఢంగా అనువదించినారు. దాన్ని వారు తమ జీవిత కాలంలో మొత్తం అచ్చు వేసినట్లు లేరు. అక్కడక్కడా కొన్ని అచ్చయిన పద్యాలూ కనిపిస్తాయి. బిల్హణ మహాకవిదే అయినా కర్ణ సుందరి అనే నాటకాన్ని అనువదించి ప్రచురించు కున్నారు. వారి

విక్రమాంకదేవ చరిత్ర అచ్చు కాకున్నా రాతప్రతి మీదనే చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు మొదలుకొని ఆనాటి మహాపండితులు ప్రశంస పూర్వకమైన అభిప్రాయాలను సామల సదాశివగారు చదివారు. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రి గారు ఆంధ్ర బిల్హణ బిరుదాంకితులు.

సదాశివ గారు వారి దగ్గర శిష్యరికం చేయలేదు. కానీ ఒక్కొక్కప్పుడు వారి సన్నిధానంలో కూర్చుండి, తరచుగా జాబులు రాస్తూ అనేక సాహిత్య విషయాలు తెలుసుకున్నారు. కాబట్టి కప్పగంతుల వారిని సామల సదాశివగారు గురు స్థానీయులుగా భావించారు.

**<u>ప్రశ్నలు.</u>**

22. విక్రమాంకదేవ చరిత్రను సంస్కృతమున రచించిన కవి ఎవరు ?

అ) కాళిదాసు ఆ) నన్నెచోడుడు ఇ) బిల్హణుడు ఈ) భారవి

23. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారు అనువదించిన నాటకం ఏది?

అ) శాకుంతలా దుష్యంతము ఆ) కర్ణసుందరి

ఇ) గయోపాఖ్యానం ఈ) పైవేవికాదు

24. కప్పగంతుల లక్ష్మణ శాస్త్రిగారి బిరుదు ఏది?

అ) ఆంధ్ర కేసరి ఆ) ఆంధ్రబిల్హణ

ఇ) కవికోకిల ఈ) కవిసార్వభౌమ

25. విక్రమాంకదేవచరిత్ర రాత ప్రతి పైన ఎవరి అభిప్రాయాలు రాయబడినవి.

అ) చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు మొదలైనవారు

ఆ) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి గారు మొదలైనవారు

ఇ) తిరుమల రామచంద్రరావు గారు మొదలైనవారు

ఈ) సురవరం ప్రతాప రెడ్డి గారు మొదలైనవారు

26. సామల సదాశివగారు ఎవరిని గురు స్థానీయులుగా భావించారు ?

అ) బిల్హణ గారిని ఆ) లక్ష్మి నరసింహం గారిని

ఈ) సురవరం ప్రతాప రెడ్డి గారిని ఇ) వేలూరి శివరామయ్య గారిని

**ఈ క్రింద ఇవ్వబడిన <u>రెండు పద్యాంశములలోనుండి ఒక దానిని</u> స్వీకరించి జవాబులు రాయాలి.**

(i) ఈ క్రింది పరిచిత పద్యము చదివి,అర్థం చేసుకుని,దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి

నిరయంబైన, నిబంధమైన, ధరణీ నిర్మూలనంబైన, దు
ర్మరణంబైన, గులాంతమైన నిజమున్ రానిమ్ము, కానిమ్ము, పో
హరుడైనన్, హరియైన నీరజభవుం డభ్యాగతుండైన నౌ
దిరుగన్ నేరదు నాదు జిహ్వ, వినుమా! ధీవర్య! వేయేటికిన్?

**<u>ప్రశ్నలు</u>**

27.ఈ పద్యం ఏ గ్రంథం లోనుండి స్వీకరింప బడినది?

అ) దానశీలము | ఆ) శ్రీ మహాభారతం
ఇ) శ్రీమత్ భాగవతం | ఈ) వాల్మీకి రామాయణం

28. ఈ పద్యంలో “ధీవర్య”! అనే పదం ఎవరిని సంబోధిస్తున్నది?

అ) శుక్రాచార్యుడు | ఆ) బలిచక్రవర్తి
ఇ) వింధ్యావళి | ఈ) వామనుడు

29. “నీరజ భవుండు” ఏ సమాసము?

అ) ద్వంద్వ సమాసము | ఆ) రూపక సమాసము
ఇ) ద్విగు సమాసము | ఈ) బహువ్రీహి సమాసము

30. “నిరయము” అనే పదానికి అర్థమేమిటి?

అ) కైలాసము | ఆ) వైకుంఠము
ఇ) నరకం | ఈ) స్వర్గలోకము

31. అభ్యాగతుండు పదం ఏ సంధికి చెందినది?

అ) గుణ సంధి | ఆ) యణాదేశ సంధి
ఇ) సవర్ణదీర్ఘ సంధి | ఈ) వృద్ధి సంధి

(ii) ఈ క్రింది పరిచిత కవితా పంక్తులను చదివి, అర్థం చేసుకుని, దాని దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించి రాయండి.

నగరంలో అన్ని పక్కలా
సారించాలి మన చూపులు
మహానగరాల రోడ్లకి
మరణం నాలుగు వైపులు

నగరం మహావృక్షం మీద
ఎవరికి వారే ఏకాకి
నగరం అర్థంకాని రసాయనశాల
నగరం చిక్కువీడని పద్మవ్యూహం.

<u>ప్రశ్నలు</u>

32. ఈ కవితలో అన్ని పక్కలా ఎందుకు చూపులు సారించాలి?

అ) ప్రమాదంలో పడడానికి | ఆ) ప్రమాదాలు తప్పించుకోవడానికి
ఇ) ప్రమాదాలు జరగడానికి | ఈ) బ్రతకడానికి

33. మరణం నాలుగు వైపులు అని కవి అనడంలో ఉద్దేశ్యం ఏమిటి?

అ) మరణం ఏ దిక్కునైనా రావచ్చు ఆ) మరణం పైనుండి రావచ్చు

ఇ) మరణం తూరుపు దిక్కున రావచ్చు ఈ) జననం ఏ దిక్కునైనా రావచ్చు

34. ఈ కవితలో కవి నగరాన్ని దేనితో పోల్చాడు?

అ) పద్మవ్యూహం ఆ) రసాయనశాల

ఇ) మహావృక్షం ఈ) పైవన్నీ

35. ఈ కవితను రచించింది ఎవరు?

అ) అలిశెట్టి ప్రభాకర్ ఆ) సామల సదాశివ

ఇ) పాకాల యశోదా రెడ్డి ఈ) దాశరధి కృష్ణమాచార్య

36. ఈ కవిత ఎక్కడి నుండి తీసుకోబడింది?

అ) నగర జీవితం ఆ) సిటీలైఫ్

ఇ) పల్లె జీవనం ఈ) హైదరాబాద్ డైరీ

## సాహిత్య విభాగము

37. టక్సాలీ తెలుగు అంటే ఏ ప్రాంతపు తెలుగు?

అ) తెలంగాణా ఆ) దక్షిణ తెలంగాణా

ఇ) ఆంధ్రా ఈ) వరంగల్లు

38. వర్ధంతి అనగా -------

అ) మరణించిన రోజు ఆ) పుట్టిన రోజు

ఇ) పెళ్ళి రోజు ఈ) ఇవేవీ కాదు

39. పఠనీయము అంటే ఏమిటి?

అ) పూజించదగినది ఆ) మరచిపోదగినది

ఇ) చదువదగినది ఈ) మెచ్చుకోదగినది

40. వ్యాస జయంతి జరిగిన ప్రాంతం ఏది?

అ) మహబూబ్ నగర్ ఆ) ఇటిక్యాల పాడు

ఇ) బాసర ఈ) శ్రీకాకుళం

41. అలిశెట్టి ప్రభాకర్ హైదరాబాదులో ఏర్పాటు చేసిన స్టూడియో పేరు?

అ) స్టూడియో శిల్పి ఆ) స్టూడియో చిత్రలేఖ

ఇ) సాహితీ మిత్ర ఈ) స్టూడియో పూర్ణిమ

42. నగర గీతం పాఠంలో "నాలుక్కాళ్ళు" అని దేని గురించి వాడబడింది?

అ) ఆటో రిక్షా ఆ) బైకు

ఇ) రిక్షా ఈ) కారు

43. హేమఘటం అంటే.......

అ) బంగారు కలశం ఆ) వెండి కలశం

ఇ) రాగి చెంబు ఈ) ఇత్తడి చెంబు

44. శిబి ప్రముఖులు ఏమి కోరుకున్నారు?

అ) మూడడుగుల నేలను
ఆ) కీర్తిని
ఇ) ధనాన్ని
ఈ) వరాలను

45. పోతన రచించిన గ్రంథం ఏది?

అ) వీరభద్ర విజయం
ఆ) భోగినీ దండకం
ఇ) శ్రీమత్ భాగవతం
ఈ) పైవన్నీ

46. పౌలస్త్య వధ అనే పేరు ఏ కావ్యానికి ఉన్నది?

అ) రామాయణం
ఆ) మహాభారతం
ఇ) మహా భాగవతం
ఈ) బాలకాండ

47. విశ్వామిత్ర యాగ సంరక్షణలో రాముడు మారీచునిపై ప్రయోగించిన అస్త్రం ఏది?

అ) వాయవ్యాస్త్రం
ఆ) మానవాస్త్రం
ఇ) శీతేషువు
ఈ) ఆగ్నేయాస్త్రం

48. సీతారాముల వనవాసానికి భరద్వాజ మహర్షి సూచించిన ప్రాంతం.......

అ) పంచవటి
ఆ) చిత్రకూటం
ఇ) దండకారణ్యం
ఈ) పంపాతీరం

49. దశరథుని మంత్రి ఎవరు

అ) వశిష్ఠుడు
ఆ) శతానందుడు
ఇ) విశ్వామిత్రుడు
ఈ) సుమంత్రుడు

50. సీతను అపహరిస్తే రాముడు మరణిస్తాడని రావణునికి సలహా ఇచ్చిందెవరు?

అ) శూర్పణఖ
ఆ) అకంపనుడు
ఇ) మారీచుడు
ఈ) ఖరదూషణులు

*****************